# జీవన గీతం

ఖలీల్ గిబ్రాన్



# జీవన గీతం

## ఖలీల్ గిబ్రాన్

## అనువాదం : కె. సురేష్

మంచి పుస్తకం

THE PROPHET by Khaleel Gibran

**జీవన గీతం - ఖలీల్ గిబ్రాన్**

మొదటి ముద్రణ,
హైదరాబాద్ బుక్ ట్రస్ట్ : మార్చి, 2002

మంచి పుస్తకం
మొదటి ముద్రణ : ఆగస్టు, 2011

ప్రతుల సంఖ్య : 2000

**వెల** : రూ. 30/-

**ISBN** : 978-93-80153-54-4

ప్రతులకు:

**మంచి పుస్తకం**

12-13-439, వీధి నెం. 1
తార్నాక, సికింద్రాబాదు - 500 017.
ఫోన్ : 94907 46614
email : info@manchipustakam.in
web : www.manchipustakam.in

కంపోజింగ్, లే అవుట్ : పద్మ
ముఖచిత్ర డిజైన్ : చరిత ఇంప్రెషన్స్

**ముద్రణ :** చరిత ఇంప్రెషన్స్
1-9-1126/బి,
అజామాబాద్, హైదరాబాదు,
ఫోన్: 2767 8411.

# పరిచయం

1953లో 'నా గొడవ' రెండవ ముద్రణ జరుగుతున్నప్పుడు 'ఖలీల్ గిబ్రాన్' పుస్తకం 'ది ప్రాఫెట్' నా చేతికి వచ్చింది. మిత్రుడు ఏల్చూరి సుబ్రహ్మణ్యం ఇచ్చిండు ఆ పుస్తకం. ఎన్నిసార్లు చదివిన్నో. అనువాదం చేయటానికి ఎక్కువ సమయం పట్టలేదు. దాన్ని నేను అర్థం చేసుకున్నంత మట్టుకు, మూలంలోని భావం మారకుండా వ్యాఖ్యానం మాదిరి అనువాదం చేసిన. ఇంగ్లీషుల ఉన్నంత క్లుప్తత తేవటానికి నా వశం కాలే. అప్పటికే ఉన్న ఉర్దూ, మరాఠీ, అరబ్బీ అనువాదాలన్నిటిని చదివిన. ఖలీల్ గిబ్రాన్ గురించీ చదివిన. నేను పోయిన అన్ని చోట్లా చదివి వినిపించి, ఎంతోమందికి చూపించి అభిప్రాయం అడిగిన. కొంతమంది విషయంతో ఏకీభవించలేదు. అనువాదం వినిపించినప్పుడు ఏమీ అనని వాండ్లు పుస్తకం అచ్చయినాంక, అదీ రాచమల్లు రామచంద్రారెడ్డి విమర్శ రాసిన తర్వాత వ్యాఖ్యానించటం మొదలుపెట్టింద్రు. విమర్శకు ముందు రామచంద్రారెడ్డి ఇంగ్లీషు అనువాదం ప్రతి వాక్యం చదివిండు. ఆయన విమర్శను ఖండించవలసిన అవసరం కానీ, నా అనువాదాన్ని సమర్థించుకోవలసిన అవసరం కానీ లేవు. విచారకరమయిన విషయమేమిటంటే, చాలామంది ఏమీ చదవకుండానే అభిప్రాయాలు ఏర్పరచుకుంటరు. కాళిదాసును చదవకుండానే అభిప్రాయాలు ఏర్పరచుకుంటరు. కాళిదాసును చదవకుండానే "ఆహా! కాళిదాసు," అంటరు. ఇది అసలు ట్రాజడీ.

"నేను కమ్యూనిస్టు వలె చెప్తున్న,", "నేను సోషలిస్టుగా మాట్లాడుతున్న,", "నేను హిందువుగ ఈ విషయం చెప్తున్న," అంటరుగానీ మరి మనిషివలె ఆలోచించేదెప్పుడు అనేది నా ప్రశ్న.

'డాక్టర్' అంటే పలుకుతరు. 'వకీల్' అంటే పలుకుతరు. 'కవీ' అంటే పలుకుతరు. కానీ 'మనిషి' అంటే "మనిషంటవ్," అని కోపానికస్తరు.

'మేం దీనికి వ్యతిరేకం', 'దానికి వ్యతిరేకం' అని ఎన్నిటినో వ్యతిరేకిస్తరు. కానీ, దేనికోసం నిలబడుతరు? మనం విభేదించే విషయాలల్ల చాల పట్టుదలగ ఉంటంకానీ దేన్నీ అంగీకరిస్తమో చెప్పం, పట్టించుకోం. సిద్ధాంతానికీ, ఆచరణాత్మక జీవితానికీ సంబంధం కనబడటం లేదు.

'నీకూ, నాకూ, వానికి
నీతుల్లో ఉన్న తేడ
కూతల్లో ఉన్న తేడ
చేతల్లో కనబడదేం' (నా గొడవ)

తెలుగుల మనకు మూడు పదాలున్నయి. నా, మా, మన అని. నా దృష్టిల నా అంటే ప్రాణి ధర్మం – నేను అనే. మా అంటే కుటుంబం, కులం అట్లాటివి. మా కుటుంబం, మా కులం, ఇట్ల. 'మనం' అన్నది అందరికి చెందింది. అంతిమంగ 'మనం' అన్నది రావాలి.

నేను ఇంకా 'నా' నుండి 'మా' వరకే రాలేదు.

మన అన్నపుడు గదా ముందడుగు (నా గొడవ)

బతుకు రెండు విధాలు. సంగడి బతుకు. అంగడి బతుకు. సంగడి అంటే స్నేహం, మైత్రి. అంగడి అంటే బజారు, వ్యాపారం జరిగేచోటు. బజారుల అన్ని సంఘర్షణలు, వైరుధ్యాలు, అంతా వ్యాపారం. 'సంగడి' బతుకులో అంతా స్నేహం. అందుకని నేననేదేమిడిదంటే సంగడి బతుకు కావాలె, అంగడి బతుకుకాదు.

సంతసముగ జీవింపగ
సతతము యత్నింతు గాని
ఎంతటి సౌఖ్యానికైన
ఇతరుల పీడింపబోను (నా గొడవ)

'ది ప్రాఫెట్' మొదటి అధ్యాయం, చివర అధ్యాయం మధ్య ఇరవై ఎనిమిది ప్రశ్నలున్నయి. అన్నీ జీవితానికి సంబంధించినవే. పిల్లల గురించి, ఇండ్ల గురించి, పెండ్లి గురించి, పని గురించి ... ఇట్లా ...

భక్త తుకారాం తన భజనలో అంటడు – ఏ జీవినీ తప్పు పట్టకు. ప్రతి ఒక్కడూ ఏదో పని చేస్తున్నడు. పని దేవునితో సమానం అని. గిబ్రాన్, ప్రేమతో పనిచేయి, ఏహ్యతతో కాదు అంటడు. పని ద్వారా ప్రేమ ప్రకటిత మవుతుంది అంటడు. ఏ పని చేసినా నీకు ప్రాణప్రదమైన వ్యక్తికోసం చేస్తున్నట్లు చెయ్యమంటడు.

'నేరం – శిక్ష' గురించి మాట్లాడినప్పుడు, "చెట్టు అంతటికీ ఎరుక లేకుండా ఒక్క ఆకు కూడా పండుబారనట్లే, మీ అందరి రహస్య సమ్మతి లేకుండా ఏ ఒక్కడూ తప్పు చెయ్యలేడు," అంటడు.

గాంధీని చంపింది గాడ్సే ఒక్కడే కాదు. ఆయన ఆలోచనలతోటి ఏకీభవించనివాండ్లు ఆయన పార్టీలోనే కాక ఆయన అనుచరుల్లో, ప్రభుత్వంలో ఎంతోమంది ఉన్నరు. దేశ విభజన తర్వాత, తేలిన లెక్కల ప్రకారం పాకిస్తాన్ ఇండియాకు 220 కోట్లు, భారత్ పాకిస్తాన్‌కు 55 కోట్లు ఇవ్వవలసి ఉండె. పాకిస్తాన్‌ను మనకివ్వవలసిన 220 కోట్లలో ఆ 55 కోట్లు జమ పట్టుకోమని అంటే గాంధీజీ ఒప్పుకోకుండా, పాకిస్తాన్ పేద దేశం, 55 కోట్ల ధనం ఇవ్వవలసిందే అని పట్టుపట్టిండు. ఆ డబ్బు ఇచ్చిన తర్వాత పటేల్ ఇట్ల అన్నడు – "We are giving these 55 crores to Pakistan to save Bapu from some mental agony. Inspite of this Pakistan remains same - then - fate, fate, fate."

స్నేహం గురించి గిబ్రాన్ చెప్పినప్పుడు, నీ అవసరాల సమాధానమే నీ స్నేహితుడంటడు. అక్కర ఏర్పడంగనే తెలిసేది స్నేహితునికీ, దేవునికీ మధ్య తేడా. చెలిమి గురించి రాసిన గేయంలో 'నా గొడవ'లో రాసిన

'అక్కరలు దీర్చమని అడగనక్కరలేదు
అడిగినను అయ్యదియు యాచనసలే కాదు
అడగకయె పొందినను అపచారము కాదు' అని.

ఈ గేయం విన్నాంకనే ఏల్చూరి గిబ్రాన్‌ను బాగా చదివినట్లున్నవు అన్నడు. అప్పటికి గిబ్రాన్ రచనలేవీ నేను చదవలేదు. ఆ మాటే అన్న ఏల్చూరితో. అప్పుడే, తన దగ్గరి "The Prophet" నాకిచ్చిండు.

ప్రాఫెట్ ఎన్నిసార్లు చదివిన్నంటే, నా అనువాదం మోస్తరే అందులోని ప్రతివాక్యం గుర్తున్నది. గిబ్రాన్ ప్రతి విషయం గురించి చాలా లోతుగా, ఎంతో ఆధునికంగా చెప్పిండు. 'బతుకు పుస్తకం' అని అందుకే నేను పేరు పెట్తే, శశాంక దాన్ని 'జీవన గీత' అని మార్చిండు.

చట్టం తప్పుతుంది, మతం తప్పుతుంది, ప్రభుత్వం తప్పుతుంది, న్యాయం తప్పుతుంది కాని బతుకు తప్పదు. బతక్క తప్పదు: బతుక్కు సంబంధించిన పుస్తకం కనుకనే ఇప్పటికీ కొత్తగానే ఉంటుంది. ఖలీల్ గిబ్రాన్ మహానుభావుడు.

నక్కలగుట్ట **కాళోజి నారాయణరావు**
18-1-02

అతడు అల్ ముస్తఫా. ఎంపిక చేయబడినవాడు. అందరికీ ప్రీతిపాత్రుడు. తన రోజుకి అతడే తొలి సంధ్య. తాను పుట్టిన దీవికి తిరిగి తీసుకెళ్ళే ఓడకోసం ఆర్ఫలీస్ నగరంలో పన్నెండు సంవత్సరాలు వేచి ఉన్నాడు.

పన్నెండో సంవత్సరంలో, కోతల నెలలో ఏడో రోజున నగరం గోడలు దాటి కొండనెక్కి సముద్ర దిశగా చూశాడు. మంచు తెరలలోనుంచి వస్తున్న తన ఓడ కనపడింది.

అతడి హృదయపు తలుపులు తెరుచుకుని, ఆనందం సముద్రం మీద ఎంతో దూరం ప్రవహించింది. కళ్ళు మూసుకుని తన ఆత్మ నిశ్శబ్దాలలో ప్రార్థన చేశాడు.

కొండదిగి వస్తుండగా విచారం అతడిని కమ్ముకుంది. తన హృదయంలో ఇలా అనుకున్నాడు:

ప్రశాంతంగా, దుఃఖం లేకుండా ఎలా వెళ్ళగలను? లేదు, ఆత్మ గాయపడకుండా ఈ నగరం విడిచి వెళ్ళలేను.

ఈ నగరం గోడల మధ్య బాధతో సుదీర్ఘ రోజులు గడిపాను,

ఒంటరిగా సుదీర్ఘ రాత్రుళ్లు గడిపాను. తన బాధనుండి, ఒంటరితనంనుంచి ఎవరు మాత్రం విచారించకుండా వెళ్లగలరు?

ఈ వీధులలో నా ఆత్మ తునకలనెన్నింటినో వెదజల్లాను. నా కోరికల పిల్లలు ఈ కొండలలో నగ్నంగా తిరుగు తుంటారు. ఏ బరువూ లేకుండా, ఏ బాధా లేకుండా వీళ్ల నుండి నేను ఎలా వెళ్లిపోగలను?

ఈ రోజు నేను వదిలేసేది ఒక బట్ట కాదు, నా చేతులతో చీరివేసిన చర్మాన్ని.

నేను ఇక్కడ విడిచి వెళ్ళేది ఒక ఆలోచనని కాదు, ఆకలితో, దప్పికతో తీపెక్కిన హృదయాన్ని.

అయినప్పటికీ మరింతకాలం నేనిక్కడ తచ్చాడలేను.

అన్నిటినీ తన వైపునకు పిలిచే సముద్రం నన్నూ పిలుస్తోంది, నేను వెళ్లాలి.

రాత్రిళ్లు గంటలు గడిచిపోతున్నప్పటికీ ఉండి పోవడమంటే గడ్డ కట్టడమే, స్ఫటికంగా మారటమే, మూసలో బంధింప బడటమే.

ఇక్కడ ఉన్నవన్నీ నా వెంట తీసుకెళ్లాలని ఉంది. కాని ఎలా తీసుకెళ్లగలను?

తమకు రెక్కలనిచ్చిన నాలుకను, పెదాలను మాటలు తమ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=394**